31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

ఆదివారం 28 జూన్ 2026 | పేజీలు : 8

## కోరుట్లలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలి

◆మంత్రి పొన్నంను కోరిన ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్



**చురకలు విలేకరి, కోరుట్ల, జూన్ 27 :** కోరుట్ల పట్టణ ప్రజల భద్రత దృష్ట్యా కోరుట్లలో ప్రత్యేక ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోరుట్ల పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో అగ్నిప్రమాదాలు, ఇతర అత్యవసర ఘటనలు సంభవించినప్పుడు వెంటనే స్పందించే విధంగా స్థానికంగా ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయడం అత్యంత అవసరమని వివరించారు. ప్రస్తుతం సమీప ప్రాంతాల నుంచి అగ్నిమాపక సిబ్బంది చేరుకునేలోపు విలువైన సమయం వృథా అవుతోందని, దీంతో ప్రాణ, ఆస్తి నష్టం పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ప్రజల భద్రత, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కోరుట్లలో వీలైనంత త్వరగా ఫైర్ స్టేషన్ మంజూరు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కోరారు.

### మహిళ సాధికారికతకు

## ప్రభుత్వం కృషి చేస్తుంది



◆ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో పేదల సొంతింటి కల సాకారం

◆జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 27 :** మహిళ సాధికారికతకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో పేదల సొంతింటి కల సాకారం అవుతుందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. శనివారం జగిత్యాల నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పూర్తయిన ఇందిరమ్మ ఇండ్లను ఆయన ప్రారంభించి లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జగిత్యాల రూరల్ మండలంలోని అనంతారం గ్రామంలో ఈజిఎస్ నిధులు రూ.10లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళ సాధికారికతకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని,పేదప్రజల సొంతింటి కల సాకారం కోసం ఇందిరమ్మ ఇళ్లు

2లో

### రెండేళ్లుగా నిలిచిన కాళేశ్వరం

# లింక్ 2 నిర్మాణ పనులు

నిధుల సమస్యా, మరేదైనా కారణమా?



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 27 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం పెద్దవాగుపై గత ప్రభుత్వ హయాంలో ఆగమేఘాల మీద రైతుల నుండి భూములు సేకరించి పనులు ప్రారంభించి యుద్ధ ప్రాతి పదికన పనులు సాగించి నప్పటికి ప్రభుత్వం మారిపోగానే కాళేశ్వరం లింక్ 2 ప్రాజెక్టు పనులను మెఘా ఇంజనీరింగ్ కంపెనీ నిలిపివేసింది. కారణం తెలియని పరిస్థితి,ఇప్పటికే పూర్తయ్యే ఈ ప్రాజెక్ట్ పనులను రెండేళ్లుగా నిలిపివేసి మెఘా కంపెనీ పెట్టబేడా సర్దేసి వెళ్ళిపోయింది. కోట్లు వెచ్చించి ఎల్లంపల్లి గోదావరి రిజర్వాయర్ కోటిలింగాల బ్యాక్ వాటర్ నుండి వెల్గటూర్ శివారు పెద్ద వాగుపై నిర్మిస్తున్న కాళేశ్వరం లింక్ 2 ప్రాజెక్టుద్వారా టన్నెల్, గ్రావిటితో నీటిని వరద కాలువ ద్వారా మిడ్ మానేర్ కు తరలించేందుకు ఈ ప్రాజెక్టు పనులను మెఘా కంపనికి ప్రభుత్వం అప్పగించగా శరవేగంగా పనులు జరిగాయి.మొదట భూసేక రణ, పరిహారం విషయంలో రైతులు ఆందోళనకుదిగడం, కాంగ్రెస్ పార్టీ రైతులకు మద్దతుగా నిలబడడం, ఈ ప్రాజెక్ట్ వల్ల ఎలాంటి ఉపయోగం లేదని కమీషన్ల కోసమే కెసిఆర్ ప్రభుత్వం అదనపు టిఎంసీ ప్రాజెక్టు నిర్మాణం చేపడుతుందని విమర్శలు చేసిన విషయం తెలిసిందే,అయినా అప్పటి ప్రభుత్వం ప్రాజెక్ట్ పనులను యాదావిదిగా కొనసాగించింది, చాలా వరకు పనులుపూర్తయ్యే దశకు చేరుకునే సమయానికి ప్రభుత్వం మారడంతో మెఘా కంపెనీ గత రెండేళ్లుగా పనులను నిలిపివేసింది.కారణం ఏంటని ఆరాతీస్తే వేరే చోట మెఘా కంపెనీ పనులు చేపట్టినందున ఇక్కడ పనులు నిలిపివేసినట్లుచెబుతున్నా, నిధులు సమకూర్చక పోవడం వల్ల పనులు నిలిపివేసినట్లు తెలుస్తుంది. ప్రాజెక్టులో భాగంగా పెద్దవాగుపై నిర్మించిన రెండు బ్రిడ్జీలకు ఇరువైపు లా శాశ్వత రోడ్డు నిర్మాణం చేపట్టక పోవడం తో వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. దుమ్ము దూళితో ప్రమాదాలు జరిగే పరిస్థితి నెలకొంది.వేరే చోటికి తరలించి నూతంగా నిర్మించాల్సిన విద్యుత్తు సబ్ స్టేషన్ పనులు ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. ప్రస్తుత వర్షాకాలం ప్రారంభం కావడంతో వాగులో

-2లో

### వెల్గటూర్ పోలీస్ స్టేషన్

## తనిఖీ చేసిన జగిత్యాల డీఎస్పీ

◆రికార్ధుల పరిశీలన, అధికారులతో సమీక్ష, పలు సూచనలు చేశారు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 27 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ పోలీస్ స్టేషన్ లో శనివారం జగిత్యాల సబ్-డివిజనల్ పోలీస్ అధికారి (డీఎస్పీ) కె. పురుషోత్తం రెడ్డి వార్షిక తనిఖీ చేపట్టినట్లు ఎస్సై పి. ఉదయ్ కుమార్ తెలిపారు.దీనిలో భాగంగా స్టేషన్లో నిర్వహిస్తున్న అన్నిరకాల రికార్డులు, కేసు ఫైళ్లు, స్టేషన్ జనరల్ డైరీ,ఎఫ్ఐఆర్ రిజిస్టర్, సీసీటీఎన్ఎస్ నమోదు,పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి,పెండింగ్ వారెంట్లు, సమన్లు,రౌడీ షీటర్లు,హిస్టరీ షీటర్ల పర్యవేక్షణ,స్టేషన్ నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి రికార్డు చట్టబద్ధంగా, పారదర్శకం గా, ఎప్పటికప్పుడునవీకరించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్ ప్రజలకు న్యాయం అందించే మొదటి వేదిక అన్నారు. స్టేషన్కు వచ్చే ప్రతి ఫిర్యాదు దారునితో

2లో

### ప్రజా పాలన ప్రగతి ప్రణాళికతో

## పాలన మరింత చేరువ

◆ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా ప్రత్యేక అధికారి, దేవాదాయ శాఖ , పర్యావరణ, అటవీ శాస్త్ర మరియు సాంకేతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్

◆ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా అధికారులతో కలిసి సమీక్ష




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట, జూన్ 27 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక తో పాలన ప్రజలకు మరింత చేరువ అయిందని ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా ప్రత్యేక అధికారి, దేవాదాయ శాఖ, పర్యావరణ, అటవీ శాస్త్ర సాంకేతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ తెలిపారు. మార్చి 6వ తేదీ నుంచి జూన్ 12 వ తేదీ వరకు 99 రోజుల

2లో

## మహిళ సాధికారికతకు ప్రభుత్వం కృషి చేస్తుంది



**మొదటి పేజీ తరువాయి...**మంజూరు చేస్తున్నామన్నారు. విద్య వైద్యానికి కేంద్రంగా జగిత్యాల అభివృద్ధి చెందుతుందని, రూ.235 కోట్లతో నూతన హాస్పిటల్ నిర్మాణంతో జగిత్యాల జిల్లా కేంద్రంలో 730 పడకల ఆసుపత్రి అందుబాటులోకి రానుందని, నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. అనంతారం నేషనల్ హైవే వంతెన విషయంలో కేంద్రం, ఎంపీ అర్వింద్ దృష్టికి తీసుకెళ్లిన ఫలితం మాత్రం శూన్యమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల పక్షపాతి ప్రభుత్వమని, చిన్న సన్నకారు రైతులు రెండు ఎకరాల లోపు రైతులకు రైతు భరోసా నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. పేద మధ్యతరగతి ప్రజలకు సన్నబియ్యం, ఉచిత కరెంటు, ఉచిత బస్సు, రేషన్ కార్డులు ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. గ్రామాల్లో స్థలం గుర్తిస్తే మహిళా సంఘాల భవనాలకు నిధులు మంజూరు చేస్తామన్నారు. గ్రామాల్లో నూతన రోడ్లకు మహర్దశ అని వర్షాకాలంలో త్వరిత గతిన రోడ్లు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి, పిఎసిఎస్ చైర్మెన్ సందీప్ నావు, సర్పంచ్ రవీనా మహేష్, నాయకులు బాల ముకుందం, నక్కల రవీందర్ రెడ్డి, గంగన్న, గాదె శ్రీనివాస్, ఏఈ విజయ్, మాజీ ఎంపీటీసీ సురేందర్ రెడ్డి, సర్పంచ్ మల్లేష్, సురేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికతో పాలన మరింత చేరువ



**మొదటి పేజీ తరువాయి...** కార్యాచరణలో భాగంగా జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కింద 10 అంశాలతో వివిధ శాఖల ఆద్వర్యంలో చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలు, భవిష్యత్తు ప్రణాళికల రూపకల్పనపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశానికి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా ప్రత్యేక అధికారి, దేవాదాయ శాఖ , పర్యావరణ, అటవీ శాస్త్ర మరియు సాంకేతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ హాజరుకాగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి పనులు ప్రజలకు చేరవేయడం, భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించడమే లక్ష్యంగా మార్చి 6 వ తేదీ నుంచి జూన్ 12 వ తేదీ వరకు జిల్లాలో చేసిన అభివృధి పనులు, అమలు చేసిన సంక్షేమ పథకాలు, వివిధ ఫైళ్ల పరిష్కారం, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విజయవంతంపై జిల్లా యంత్రాంగం రూపొందించిన పీపీటీ ప్రదర్శనను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రిన్సిపల్ సెక్రటరీ పరిశీలించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా ప్రత్యేక అధికారి, దేవాదాయ శాఖ , పర్యావరణ, అటవీ శాస్త్ర మరియు సాంకేతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ.. ప్రతి శాఖ భవిష్యత్ కార్యాచరణను స్పష్టంగా నిర్దేశించుకుని, 99 రోజుల కార్యక్రమం ద్వారా సాధించిన విజయాలను డాక్యుమెంటరీ రూపొందించాలని ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేయడం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పురోగతి, డీ అడిక్షన్ కౌన్సెలింగ్ కేంద్రం, రోడ్డు భద్రతలో భాగంగా సీపీఆర్ శిక్షణ, అవగాహన కార్యక్రమాలు, ఆరోగ్య సంరక్షణ, ఇతర పనుల్లో పురోగతిపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ను ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ అభినందించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఆర్ఓ జయశ్రీ, సీపీఓ శ్రీనివాసాచారి, జడ్పీ సీఈవో వెంకట మాధవ రావు, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా పశువైద్య అధికారి రవీందర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఆయా మండలాల ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.

## రెండేళ్లుగా నిలిచిన కాళేశ్వరం...

**మొదటి పేజీ తరువాయి...** వచ్చే వరదతో ప్రాజెక్టు పనులు సాగడానికి ఆటంకం కలిగే పరిస్థితి. ఇలాంటి పరిస్థితిలో కాళేశ్వరం లింక్ 2 పనులు కొనసాగుతాయో లేదో నన్న సందేహం కలుగుతుంది. ఏ కారణం చేత పనులు నిలిపి వేశారో తెలియ కున్నా ఇప్పటి కైన వెల్గటూర్ వద్ద కాళేశ్వరం లింక్ 2 పనులను తిరిగి పునరుద్దరించి పూర్తి చేస్తారా లేక రాజులపైన రాళ్లపాలు చందమేనా అంటూస్థానిక ప్రజలు వాపోతున్నారు.

# వెల్గటూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జగిత్యాల డీఎస్పీ

**మొదటి పేజీ తరువాయి...** మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, సమస్యలను ఓర్పుతోవిని, వెంటనే చట్టపర మైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం లేకుండా,నాణ్యమైన దర్యాప్తు నిర్వహించి బాధితులకు త్వరిత గతిన న్యాయంఅందేలాచర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మహిళలు,చిన్నారులు, వృద్ధులు, దివ్యాంగులుబలహీన వర్గాలకు సంబంధించిన కేసులను అత్యంత సున్నితంగా, మానవీయ దృక్పథంతో విచారించాలన్నారు. మహిళల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ షీ-టీమ్స్, సైబర్ అవగాహన కార్య క్రమాలు, మహిళా రక్షణచట్టాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించా లన్నారు.సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యం లో ప్రజలకు డిజిటల్ భద్రతపై నిరంతరం అవగాహన కల్పించాలని, ఆన్లైన్ మోసాలు, ఓటీపీ, బ్యాంక్ ఖాతా వివరాలు, క్యూఆర్ కోడ్ మోసాలు, సోషల్ మీడియా మోసాలపై ప్రత్యేక ప్రచార కార్య క్రమాలు నిర్వహిం చాలన్నారు. గంజాయి,డ్రగ్స్,అక్రమ మద్యం, పేకాట, జూదం, ఇసుక అక్రమ రవాణా, గుట్కా, ఇతర చట్ట విరుద్ధ కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచి, సమాచారం సేకరించి కఠిన చర్యలు తీసుకోవాలనిసూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో గ్రామస్థాయి ఇంటెలిజెన్స్‌ను మరింత బలోపేతం



చేయాలని, గ్రామ సందర్శనలను క్రమంతప్ప కుండా నిర్వహిస్తూ గ్రామ పెద్దలు, యువత, మహిళా సంఘాలు, ప్రజాప్రతినిధులతో సమన్వయం పెంచుకోవాలని తెలిపారు. చిన్న చిన్న వివాదాలను చట్ట పరిధిలో నేసామరస్య పూర్వకంగా పరిష్కరిం చేందుకు కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలను మరింత సమర్థ వంతంగా అమలు చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసు కోవాలని,డ్రంక్ అండ్ డ్రైవ్, అతివేగం ,హెల్మెట్,సీట్‌బెల్ట్ వినియోగం, మైనర్లు వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనలపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలు, గ్రామాల్లో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం కల్పించాలనిసూచించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, శాస్త్రీయ ఆధారాల తో నాణ్యమైన దర్యాప్తు నిర్వహించి, కోర్టు విచారణల్లో సకాలంలో చార్జి షీట్లు దాఖలు చేయాలని, నేరస్తుల పై చట్టపరమైన చర్యలు సమర్థవం తంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వారెంట్ల అమలు, నిందితుల అరెస్టులు, పరారీలో ఉన్న నేరస్తుల గుర్తింపు వంటి అంశాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు,రికార్డుల నిర్వహణ ,ఆయుధాల సంరక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ,సిబ్బంది క్రమశిక్షణ,




యూనిఫాం, సమయపాలన, ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించడం వంటి అంశాల పై పలు సూచనలు చేశారు.తనిఖీ అనంతరం డీఎస్పీ పురుషోత్తం పోలీస్ అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వ హించి,నేరనియంత్రణ,శాంతిభద్రతల పరిరక్షణ,పెండింగ్ కేసుల పరిష్కారం ,ప్రజా సేవల మెరుగుదల, కమ్యూనిటీ పోలీసింగ్,సాంకేతిక పరిజ్ఞాన విని యోగం తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ప్రజల విశ్వాసాన్ని పెంపొందించే విధంగా ప్రతి పోలీసు అధికారి బాధ్య తాయుతంగా, పారదర్శ కంగా విధులు నిర్వహించాలని,అదే విధంగా రౌడీ షీటర్ల పైన ఎల్లవేళలా నిఘా ఉంచాలని,నేరస్థులపట్ల కఠినంగా ఉండాలని సూచించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో ధర్మపురి సీఐ రాం నర్సింహారెడ్డి, ధర్మపురి ఎస్సై మహేష్, బుగ్గారం ఎస్సై సతీష్, గొల్లపల్లి ఎస్సై కృష్ణసాగర్ రెడ్డి, వెల్గటూర్ పోలీస్ స్టేషన్అధికారులు,సిబ్బందిపాల్గొన్నారు.

# ఘనంగా మొహరం వేడుకలు

### - పిరిల ఉరేగింపు, మొహరం మటికీల వేడుక



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం, జున్ (27) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలో మొహరం వేడుకలు జరిగాయి. ఈసందర్భంగా శనివారం భక్తులు మటికీలను తీశారు. మండలం లోని బర్దిపుర్, గోదుర్,వర్షకోండ,అమ్మకపెట్ తదితర గ్రామాల్లో కొత్త చిన్న కుండలను తీసుకువచ్చి వాటిని శుభ్రంగా కడిగి దానికి పూలతో గంధం తో అలంకరించి ఇంట్లో బెల్లం పానకం తీసి ఆ మట్టికిలో పోసి డప్పు చప్పుల మధ్య స్థానిక మసీదులకు తీసుకువెళ్లి పీరీల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి పిరిలకు సమర్పించారు.తొమ్మిదో రోజు



ఈ మటికిల పానకం చేయడం జరుగుతుంది. అలాగే పదవ రోజైన షహదత్ అనగా పెద్ద సరిగతి వేడుకలు జరీగాయి దీంతో మొహరం వేడుకలు ముగింపు జరుగుతుంది. ఈసందర్భంగా బర్దిపుర్ గ్రామంలో సోంతి మెహన్ యెగి కర్వల్ ట్లస్టు అధ్వర్యం పిరిల ఉరేగింపు పెద్దయెత్తున్న పులి వేశాల మధ్య సాగింది. గ్రామస్తులు, భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో అయాగ్రామల భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు ప్రజలంతా సహకరించాలి

**-డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్)**



**చురకలు ప్రతినిధి హైదరాబాద్, జూన్,27 :** కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తెలంగాణ వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ప్రారంభమైన ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా శనివారం బూత్ స్థాయి అధికారులు (బి ఎల్ఓలు) తెలంగాణ నాన్-గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. హుస్సేని (ముజీబ్) నివాసాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా అధికారులు ఆయన కుటుంబ సభ్యుల ఓటరు వివరాలను పరిశీలించి, నిర్దేశిత ఎన్యుమరేషన్ ఫారాలను అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ ముజీబ్ హుసేని మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం,ఓటర్ల జాబితాలోని తప్పులను సరిదిద్దడం లక్ష్యంగా చేపట్టిన SIR సర్వే అత్యంత కీలకమని అన్నారు.ప్రభుత్వ ఉద్యోగులుగా, బాధ్యతాయుతమైన పౌరులుగా ప్రజలందరూ ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించి, ఇంటింటికీ వచ్చే బీఎల్ఓలకు సరైన సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్రవ్యాప్తంగా సుమారు 36,000 మంది బీఎల్ఓలు జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటి సర్వే నిర్వహిస్తారని తెలిపారు. తొలి విడతలో కేవలం ఎన్యుమరేషన్ ఫారాలను మాత్రమే అందజేస్తారని, వారం రోజుల తర్వాత అధికారులు తిరిగి వచ్చి పూర్తి చేసిన ఫారాలను సేకరిస్తారని వివరించారు.ఈ దశలో ఎలాంటి అధికారిక పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.సర్వే అనంతరం జూలై 31న ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల చేయనున్నట్లు తెలిపారు.జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు తప్పుల సవరణలు, కొత్త ఓటర్ల నమోదు కోసం దరఖాస్తులు స్వీకరిస్తారని, వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం అక్టోబర్ 1, 2026న తుది ఓటర్ల జాబితాను అధికారికంగా విడుదల చేయనున్నట్లు మీడియాకు వెల్లడించారు.

# ఇబ్రహింపట్నంలో బయటపడ్డ ఖడ్గం..!

**- పెద్ద చెరువులో మోరం తీస్తుండగా ఖడ్గం ఆచూకీ**
**- ఏలనాటి ఖడ్గముగా గ్రామస్తుల అంచనా..?**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జూన్ (27) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో అతి పురాతన ఖడ్గం బయటపడింది. శనివారం గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామ శివారులోని పెద్ద చెరువు ప్రాంతంలో రైతుల తోటల కోసం మట్టి తరలిస్తుండే క్రమంలో మట్టిలో నుండి భారీ ఖడ్గం బయట పడగా ఖడ్గాన్ని జాగ్రత్తగా గ్రామానికి తీసుకురాగ,ఖడ్గాన్ని చూసిన పలువురు ఏలనాటి ఖడ్గంగా అంచనా వేశారు.ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో పూర్వం రోజుల్లో ఈ ప్రాంతంలో ఖడ్గాలు తయారు చేసేవారని, సాలార్జింగ్ మ్యూజియంలో సైతం ఇక్కడ తయారుచేసిన ఖడ్గాన్ని భద్రపరిచినట్టు స్థానికులు చర్చించుకుంటున్నారు.మరి కొందరు పురవస్తు శాఖ అధికారులు పరిశీలించి ఖడ్గం వివరాలు తెలపాలని కోరుతున్నారు.

# మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి

**- మహిళా సంఘాలతో సమీక్ష సమావేశంలో వర్షకోండ సర్పంచ్ పోనుకంటీ వెంకట్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (27) :** మహిళలు అన్ని రంగల లో అభివృద్ధి చెందాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం వర్షకోండ గ్రామ సర్పంచ్ పోనుకంటీ వెంకట్ అన్నారు. గ్రామంలో మహిళసంఘ భవనంలో శనివారం మహిళా సంఘాల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళలకు ప్రమాద భీమా కింద 10 లక్షల ఇన్స్ రెన్స్,లోన్ భీమా,సురక్ష భీమా,మహిళ శక్తి క్యాంటీన్, మహిళకు సోలార్, నాటు కోళ్ల పెంపకం,పాల ఉత్పత్తిలో తయారు చేసే వస్తువులు, పాడి గేదెలు,పిండి గిరినీలు,ఎంటర్ ప్రైజెసులు,బ్యాంక్ లింకేజ్,స్త్రీ నిధి రుణాలు,వడ్డీ లేని రుణాలు పోంది. మహిళ ప్రభుత్వం కల్పిస్తున్న పథకాల తో అభివృద్ధి పోంది అన్నిరంగాల్లో రాణించాలన్నారు.ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాకేశ్,వార్డు సభ్యులు ,పిస్క చంద్రయ్య, సాలవాల లావణ్య,దోస నవనీత ,సిఎ లు అప్సర, లక్ష్మి,రుక్సాన మహిళా సంఘాల అధ్యక్షులు,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి ఇన్యుమరేషన్ పత్రాలు అందచేయ్యాలి

**-ఇన్యుమరేషన్ పత్రాలు మృతి చెందిన,వలస వెల్లిన వారికి ఇవ్వద్దు**
**-కోరుట్ల ఆర్డిఓ ఎల్ జివకర్ రెడ్డి**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (27) :** ప్రతి ఇంటికిఇన్యుమరేషన్ పత్రలు జున్ 30వరకు అందచేయ్యాలని జగిత్యాల జిల్లా కోరుట్ల ఆర్డిఓ ఎల్ జివకర్ రెడ్డి అన్నారు.ఇబ్రహింపట్నం మండలం లోని వర్షకోండ గ్రామంలో ప్రత్యేక సమగ్ర సవరణ సర్ కార్యక్రమం లో భాగంగా,బియల్ఓల ద్వారా, ఇన్యుమరేషన్ పత్రలు ఇంటింటికి పంపిణీ కార్యక్రమంను ఆర్డిఓ పరిశీలించి ప్రతి ఇంటికి నేరుగా పత్రలు పంపిణీ చెయ్యాలని,పంపిణీ చేసిన వారిని మాత్రమే స్కాన్ చేసి య్యాపులో అప్లోడ్ చెయ్యాలని,మృతిచెందిన, వలస వెల్లినవారు, డబుల్ ఓటు ఉన్నవారికి ఇన్యుమరేషన్ పత్రలు ఇవ్వకూడదని ,అటువంటివారి ఇన్యుమరేషన్ పత్రలు బిఎల్ ఓల దగ్గరే ఉంచుకోవాలని,సర్ నిబందనల ప్రకారం పనీచేయ్యలన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కే.ప్రసాద్, సీనియర్ సహాయకులు సిహెచ్ రాజారామ్, ఆర్ ఐ లు రమేష్, రేవంత్ రెడ్డి,సిబ్బంది, బియల్ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## వేరువేరు సంఘటనలలో ఇద్దరు యువకుల ఆత్మహత్య

**-కారణాలేమైన తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చిన యువకులు**




**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 27 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం రాజక్కపల్లె, ముత్తునూర్ గ్రామాలకు చెందిన ఇద్దరు యువకులు వేరువేరు సంఘటనల్లో ఆత్మహత్యకు పాల్పడి మృతిచెందడంతో ఆయా గ్రామాల్లో విషాదఛాయాలు అలుముకున్నాయి.రాజక్కపల్లెకు చెందిన గుమ్ముల సాయిమనోజ్ 23, మొక్కట్రావుపేట శివారులోని ప్రకృతివనంలో చెట్టుకు ఉరివే సుకొని మృతి చెందగా, ముత్తునూర్ కు చెందిన మేడి ఆదర్శ్ 21,గడ్డి మందుసేవించి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు.రాజక్కపల్లెకు చెందిన సాయి మనోజ్ తల్లిదండ్రులతోపాటు హైదరాబాద్ లో ఉంటున్నట్లు, శుక్రవారం స్వగ్రామంలోని అమ్మమ్మ ఇంటివద్దకు వచ్చి శనివారం తెల్లవారుజామున ప్రకృతివనంకు వెళ్లి ఉరేసుకు న్నట్లు తెలుస్తుంది.ముత్తునూర్ కు చెందిన మేడి ఆదర్శ్ కుక్కల గూడూర్ గ్రామానికి వెళ్లి తిరిగి వస్తూ గడ్డిమందు తాగి ఆత్మ హత్య చేసుకున్నట్లు తెలిసింది.పుట్టెడు దుఃఖంలో ఉండికూడా మేడి ఆదర్శ్ తల్లిదండ్రులు కుమారుడి కళ్ళను ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రికి దానం చేయడం విశేషం.వీరి ఆత్మహత్యలకు కారణాలు ఏమైనా నవయువకులు క్షణికా వేశంలో ఆత్మహత్యకు పాల్పడి తనువు చాలించడంతో వారి తల్లిదండ్రులకు పుట్టెడు దుఃఖాన్ని,కడుపుకోతను మిగిల్చివెళ్లడం విషాధాకరం.

## ఓటరు జాబితా ప్రత్యేక సవరణ సర్వే తీరు పరిశీలించిన రాజస్వ అధికారి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 27 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల రెవిన్యూ కార్యాలయం లో ఓటర్ల జాబితా సమగ్ర సర్వేలో భాగంగా బిఎల్ఓ, ఐసిడిఎస్ సూపర్వైజర్ లకు శనివారం రాజస్వ అధికారి ఆర్డీఓ మెట్పల్లి నర్సింహారావు ఆవగాహన కల్పించి పలు సూచనలు చేశారు.ఈనెల నుండి జులై 24వరకు నెల రోజుల పాటు జరిపే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దీనిలో భాగంగా వెల్గటూర్ పిఎస్ నంబరు 80 లో బిఎల్ఓ ఇంటింటి ఎన్యూమరేషన్ ఫామ్ డిస్ట్రిబ్యూష న్ ఎలా నిర్వహిస్తున్నారో పరిశీలిం చారు. త్వరిత గతిన సర్వే ఎలా జరుపాలో బిఎల్ఓ, సూపర్వైజర్లకు తెలిపి సూచనలు జారీచేశారు.ఈ కార్యక్రమములో వెల్గటూర్ తహశీల్దార్ శేఖర్, ఎంపిడిఓ, ఆర్ ఐ లు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

**చురకలు విలేకరి, మల్లాపూర్, జూన్ 27 :** అప్పుల బాధతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మల్లాపూర్ మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన చినోళ్ళ శంకర్ (42) సుజాత దంపతులకు ఇద్దరు కుమారులు సంతానం మృతుడు శంకర్ గత నాలుగు నెలల క్రితం గల్ఫ్ దేశం వెళ్లి తిరిగి రావడం వల్ల అప్పులయాయి. అప్పులు తీర్చే మార్గం కనిపించకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఈ క్రమంలో శనివారం ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ సమీపంలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడట్టు, మృతుడి భార్య సుజాత పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎ. అనిల్ తెలిపారు.

# సీనియర్ సిటిజెన్స్ కమిషన్ ఏర్పాటు చేయాలి

**చురకలు విలేకరి, జగిత్యాల,జూన్ 27 :** సీనియర్ సిటిజెన్స్ కమిషన్ ఏర్పాటు చేయాలని జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు.ప్రపంచ వయోధికులపై వేధింపుల నివారణకు అవగాహన పక్షోత్సవాల సందర్భంగా కార్యాలయంలో శనివారం డిమాండ్స్ దినం నిర్వహించారు.ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ సీనియర్ సిటిజెన్స్ కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి మా టాస్కా రాష్ట్ర అధ్యక్షులు పి.నర్సింహారావునే చైర్మన్ గా



నియమించినట్ల యితేనే సీనియర్ సిటిజెన్ల హక్కులు పరిరక్షణతో పాటు సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ఆర్టీసీ బస్సుల్లో 50శాతం రాయితీ ఇవ్వాలని,హెల్ప్ లైన్ను ప్రభుత్వమే నిర్వహించాలని,వయో వృద్ధుల రక్షణ, పోషణ చట్టం లో కేంద్రం 2019లో చేసిన ప్రయోజనకర సవరణల బిల్లు ను 7ఏళ్ళు గడిచినా పార్లమెంట్లో పెట్టి అమోదింప జేయక పోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత్ రెడ్డి,పూసాల అశోక్ రావు, కోశాధికారి వెల్ముల ప్రకాష్‌రావ్,కార్య నిర్వాహక కార్యదర్శులు కొయ్యడ సత్యనారాయణ,ఎం.డి.యాకూబ్, జిల్లా, డివిజన్,మండలాల,గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలి

**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 27:** ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలని మెట్ పల్లి ఆర్డీఓ, ఎస్ఐఆర్ ఈఆర్వో జి నరసింహారావు అన్నారు. శనివారం ధర్మపురి పట్టణంలో ఆకస్మికంగా ఎస్ఐఆర్ ప్రక్రియ ను పరిశీలించారు.అనంతరం ధర్మపురి మండల తహసిల్దార్ కార్యాలయంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై శనివారం ముఖ్య సమీక్షా సమావేశం నిర్వహించారు. మండల పరిధిలోని బి.ఎల్.ఓ, సూపర్‌వైజర్లతో కలిసి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఈఆర్వో మాట్లాడుతూ,



ప్రత్యేక సవరణలో భాగంగా ఏన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని, మండలంలో ఇప్పటివరకు జరిగిన పురోగతి సంతృప్తికరంగా ఉన్నప్పటికీ ఎక్కడా ఎలాంటి లోపాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు.సమీక్షా సమావేశం అనంతరం ధర్మపురి పట్టణంలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఏన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియను ఈఆర్వో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బూత్ లెవెల్ ఆఫీసర్లు, బూత్ లెవెల్ ఏజెంట్లతో మాట్లాడి, ఓటర్ల నమోదు మరియు సవరణల విషయంలోవారికి పలుకీలక సూచనలు మరియు సలహాలు అందించారు.ఈ సమావేశంలో తనిఖీ కార్యక్రమంలో ధర్మపురి తహసిల్దార్ ఎరుకొండ శ్రీనివాస్, నాయబ్ తహసిల్దార్ ఎల్. తిరుపతి, గిర్దావర్లు వి. భాస్కర్ రావు, ఎమ్. శ్రీనివాస్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు స్వప్న, సరస్వతి, నీలిమ మరియు మండల పరిధిలోని బి.ఎల్.ఓ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 27 :** జగిత్యాల నియోజకవర్గానికి చెందిన విద్యుత్ శాఖ అధికారులతో శనివారం జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గం లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పైన ఉన్న విద్యుత్ లైన్ ను ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణాలకు ఇబ్బంది కాకుండా షిఫ్ట్ చేయాలని, జగిత్యాల నియోజకవర్గం పరిధిలో గ్రామాల్లో తాగునీటికి సరఫరాకు,ఖరీఫ్‌లో పంట సాగుకు ఇబ్బంది కలగకుండా త్రీఫేస్ కరెంటును




ఇవ్వాలన్నారు.మెడికల్ కాలేజీ కి నలువైపులా రోడ్డు పనులకు ఇబ్బందిగా ఉన్న కరెంటు పోల్స్‌లను త్వరిత గతిన షిఫ్టింగ్ చేయాలని,రోడ్డు పనులకు అవరోధంగా ఉన్నాయని,వర్షాకాలంలో ప్రజలకు విద్యుత్ సమస్య లేకుండా ముందస్తు చర్యలు తీసు కోవాలని, అర్హులకు 200యూనిట్ల కరెంట్ అందించే విధంగా చూడాల న్నారు. రైతులకు ఇబ్బందిలేకుండా పంట పొలాల్లో, గ్రామాల్లో ప్రజలకు సమస్య లేకుండా వంగిపోయిన, ఇరిగిపోయిన పోల్స్ ను త్వరిత గతిన మార్చే విదంగా చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు.ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వంలో ప్రజలకు విద్యుత్ సమస్యలు రాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ సుదర్శనం, డిఈ గంగారం,ఏడిఈలు జవహర్ నాయక్,సింధూర్ శర్మ,ఎస్ఏవో శ్రీనివాస్,ఏఈలు,విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టులో భక్తుల సౌకర్యార్థం మొబైల్ టవర్ ఏర్పాటు

**చురకలు విలేకరి, మల్యాల, జూన్ 27 :** భక్తుల సౌకర్యార్థం శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం, కొండగట్టులో ఇండస్ టవర్స్ సంస్థ ఆధ్వర్యంలో మొబైల్ టవర్ ఏర్పాటు చేయడానికి కమిషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, హైదరాబాద్ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆ ఉత్తర్వుల మేరకు ఇండస్ టవర్స్ సంస్థతో దేవస్థానం ఒప్పందం కుదిరింది. టవర్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి, ఆలయానికి వచ్చే భక్తులకు నాణ్యమైన మొబైల్ సిగ్నల్ సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ఇండస్ టవర్స్ ప్రతినిధులు సంతోష్ రాయ్, అరుణ్ కుమార్, సదానందం, రమేష్ బాబు లు స్వయంగా దేవస్థానానికి విచ్చేసి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి అంజనా రెడ్డి, సహాయ కార్యనిర్వహణాధికారి హరిహరనాథ్ పర్యవేక్షకులు సునీల్ కుమార్ వారు పాల్గొని టవర్



ఏర్పాటుకు సంబంధించిన అంశాలపై అధికారులతో చర్చించారు. భక్తులకు మెరుగైన కమ్యూనికేషన్ సౌకర్యాలు కల్పించే దిశగా టవర్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

## పేదల సొంతింటి కలను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం



**చురకలు విలేకరి, ధర్మపురి,జూన్ 27 :** తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంత ఇంటి కలను నెరవేరుస్తుందని జగిత్యాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంఘనభట్ల దినేష్ అన్నారు.శనివారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో పూర్తయిన ఇందిరమ్మ ఇంటిని ఆయన ప్రారంభించారు. కాల్ల లక్ష్మి రాజనర్సు లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంధిరమ్మ ఇల్లు మంజూరు చేయగా పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కలలను కాంగ్రెస్ ప్రభుత్వం సహకారం చేస్తుందని పేదల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని మహిళలకు ఉచిత బస్సు ఉచిత కరెంటు రుణమాఫీ చేసి ప్రజలకు సహకారం అందించిందని తెలిపారు.రాజనర్సు దంపతులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంకు ముఖ్యమంత్రి,మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వావిలాల జగదీష్ వెంగళదాసు శ్రీనివాస్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## యువకుడికి అండగా ఎమ్మెల్యే



**చురకలు విలేకరి,మల్లాపూర్, జూన్ 27 :** కష్టాల్లో ఉన్న యువకుడికి అండగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ నిలిచి తన సేవాదాతృత్వాన్ని చాటుకున్నాడు. మండలంలోని రాఘవపేట గ్రామానికి చెందిన చిట్యాల నాగరాజు ఉపాధి కోసం కొన్ని నెలల క్రితం బహెరాన్ దేశానికి వెళ్లాడు. అక్కడ పని చేసే కంపెనీ నుంచి బయటకు వచ్చి ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నాగరాజు స్వదేశానికి వచ్చేందుకు అవసరమైన సుమారు రూ.30వేలు విమానటికెట్టు స్థానిక నాయకుల ద్వారా అందజేశారు. ఎమ్మెల్యే ఉదారతకు రాఘవపేట బీఆర్ఎస్ నాయకులతో మండల నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మద్దెల నర్సయ్య, మాజీ ఉప సర్పంచ్ అమీన్, బిఆర్ ఎస్వీ నియోజకవర్గ నాయకులు బైరి రవికుమార్, సుద్దు రాజు కుమార్, చిట్యాల నర్సయ్య, బైరి రాకేష్, దేవన్న, సోన్న మినయ్య, మద్దెల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన మల్యాల సీఐ

**చురకలు విలేకరి, మల్యాల, జూన్ 27 :** జగిత్యాల జిల్లా మల్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ మాదాసు రాజ్ కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవలే జరిగిన బదిలీల్లో మల్యాల సీఐగా పని చేస్తున్న నీలం రవి బదిలీ కాగా ఆయన స్థానంలో నియమితులైన మాదాసు రాజ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్యాల సర్కిల్లో శాంతిభద్రతలకు ప్రాధాన్యత



ఇస్తామని, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. బాధ్యతలు స్వీకరించిన సీఐకి ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# అక్రమాలను ప్రశ్నించినందుకే మాపై దాడులు

**-పోలీస్ స్టేషన్లో తప్పుడు ఫిర్యాదులు**
**-చిన్న ఓదాల గ్రామస్థుల ఆరోపణ**




**చురకలు ప్రతినిధి,మంథని,జూన్ 27 :** మంథని మండలం చిన్న ఓదాల గ్రామంలో అటవీ భూముల కబ్జాలు, అక్రమ ఇసుక రవాణాను ప్రశ్నించి నందుకే మోతుకు రాజబాబు అనే వ్యక్తి తమపై దాడులు చేసి,ఇప్పుడు తమపైనే అసత్య ప్రచారాలు చేస్తు,పోలీస్ స్టేషన్లో తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారని చిన్న ఓదాల గ్రామానికి చెందిన చిట్టవేన హరీష్, మోతుకు అశోక్‌లు ఆరోపించారు.శనివారం మంథని ప్రెస్ క్లబ్‌లో వారు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న ఓదాల గ్రామానికి చెందిన మోతుకు రాజబాబు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడినని చెప్పుకుంటూ గ్రామంలో అక్రమాలకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. సుమారు ఐదు ఎకరాల అటవీ భూమిని కబ్జా చేసి సాగు చేస్తున్నారని, ఆ కబ్జాను అడ్డుకునేందుకు ప్రయత్నించిన తమపై దుర్భాషలాడుతూ కక్ష పెంచుకుని దాడులకు పాల్పడ్డారని పేర్కొన్నారు.గ్రామంలో ట్రాక్టర్లు, లారీల ద్వారా అక్రమంగా ఇసుక రవాణా జరుగుతోందని,ఆ విషయాన్ని ప్రశ్నించినందుకు తమపై దాడులు చేయడంతో పాటు తమపైనే పోలీస్ స్టేషన్‌లో తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారని ఆరోపించారు. ఇటీవల జరిగిన ఘటనకు ఎలాంటి సంబంధం లేని మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ పేరు, గ్రామ సర్పంచ్ నాగుల రాజయ్య పేరును ఈ వివాదంలోకి లాగడం ఆశ్చర్యకరమని వారు వ్యాఖ్యానించారు.అటవీ భూముల కబ్జాలపై సంబంధిత అటవీ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని, అధికారులు కూడా కబ్జాదారులకే వత్తాసు పలుకుతున్నరని ఆవేదన వ్యక్తం చేశారు.తమపై రాళ్లతో దాడి చేశారని,నానా దుర్భాషలాడారని, ఆ ఘటనకు సంబంధించిన వీడియోను విలేకరులకు చూపుతున్నామన్నారు. అటవీ భూముల కబ్జాలు, అక్రమ ఇసుక రవాణాపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరారు.ఈ విలేకరుల సమావేశంలో గ్రామస్తులు చిట్టవేన గణపతి, మోతుకు భాస్కర్, జంజర్ల మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# జూలై 2న షేర్ అలిబాబా ఉర్స్ ఉత్సవాలు ప్రారంభం

**-ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన గులాం అహ్మద్ హుస్సేన్, దర్గా కమిటీ సభ్యులు**




**చురకలు ప్రతినిధి,కరీంనగర్ తిమ్మాపూర్ జూన్ 27 :** నగరంలోని కేబుల్ బ్రిడ్జి పక్కనే గల, అలుగునూర్ శివారులోని హజరత్ షేర్ అలీ బాబా దర్గా ఉర్సు ఉత్సవాలు వచ్చే నెల జూలై 2, 3వ తేదీలలో నిర్వహిస్తున్నట్లు దర్గా కమిటీ అధ్యక్షుడు వాజిద్ అలీ శనివారం తెలిపారు. ఈ మేరకు నగరంలో ఎంఐఎం కార్యాలయంలో దర్గా ఉర్సు ఉత్సవాల పోస్టర్ ను ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, జాయింట్ సెక్రటరీ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్, దర్గా కమిటీ సభ్యులు కలిసి ఆవిష్కరించారు. జూలై 2న షాసాహెబ్ మొహల్ల నుంచి కమాన్ మీదుగా బైపాస్ రోడ్, అలుగునూర్ చౌరస్తా నుంచి దర్గా వరకు సందల్ మహోత్సవం ర్యాలీగా నిర్వహించనున్నట్లు తెలిపారు. జూలై 3న దర్గాలో దీపాలు (చిరాగ్) వెలిగించే కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ దర్గా ఉరుసు ఉత్సవాలకు మానకొండూర్ తిమ్మాపూర్ కరీంనగర్ పెద్దపల్లి సిరిసిల్ల హైదరాబాద్ నుంచి పెద్ద ఎత్తున ప్రజలు హాజరవుతారని చెప్పారు. ఎవరు స్వేచ్ఛ వాళ్లను ప్రతి ఒక్కరూ కుల మతాల కతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని దర్గా అధ్యక్షుడు వాజిద్ అలీ కోరారు. ఈకార్యక్రమంలో దర్గా ప్రధాన కార్యదర్శి నదీమోద్దీన్ ఖాద్రి, సభ్యులు యూసుఫ్ బేగ్, అలీ, ఆయూబ్ ఖాన్, ఫహీం, మూసా తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి.. ఒకరికి తీవ్ర గాయాలు..

**-మరణంలోనూ వీడని స్నేహబంధం**
**-మండల కేంద్రంలో విషాద ఛాయలు**








**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 27 :** గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన ముగ్గురు యువకులు శుక్రవారం రాత్రి కామారెడ్డి నుండి స్వగ్రామానికి వస్తున్న సమయంలో మాచారెడ్డి నర్మల రహదారి మధ్యలో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఇందులో ఒకరు అక్కడికక్కడ మృతి చెందగా మరొకరు హైదరాబాద్ ఆస్పత్రికి చికిత్స పొందుతూ మృతి చెందారు. మరొకరి తీవ్ర గాయాలు అయ్యాయి. ఇద్దరు మృతి చెందడంతో మండల కేంద్రంలో విషాదఛాయలు అమ్ముతున్నాయి వివరాలు కెళ్తే, కామారెడ్డి నుండి గంభీరావుపేటకు షిఫ్ట్ కారులో వస్తుండగా దారితప్పి కాకుల గుట్ట తండా సమీపంలోని కోళ్ల ఫారం మలుపు వద్ద మర్రిచెట్టుకు బలంగా ఢీకొనడంతో కోట అనిల్ యాదవ్ (24) అక్కడికక్కడే మృతిచెందగా, అన్వేష్ గౌడ్ (23) హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు, మరొకరు వికాస్ (22) తీవ్ర గాయాలతో ఉండగా మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారు, ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు వీరు ముగ్గురు ఒకటే తరగతికి చెందిన క్లాస్మేట్ లు ముగ్గురిలో ఇద్దరు స్నేహితులు చనిపోవడంతో వారి స్నేహితులు తీవ్ర దుఃఖానికి గురయ్యారు.

## ఉన్నతాధికారుల ఆదేశాలు బేఖాతరు

**-అక్రమ పట్టాలతో ఇంటి కూల్చివేత**



**చురకలు ప్రతినిధి,మంథని,జూన్ 27 :** మంథని పట్టణంలో సర్వే నంబర్ 94 భూమి వ్యవహారంలో జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, మున్సిపల్ కమిషనర్ ఇచ్చిన ఆదేశాలను స్థానిక తహసీల్దార్ లెక్కచేయడం లేదని మంథని పట్టణానికి చెందిన మంథని రాజగోపాల్ శనివారం ఒక పత్రికా ప్రకటనలో ఆరోపణలు చేశారు. ప్రజావాణిలో తాను ఫిర్యాదు చేసి తొమ్మిది నెలలు గడిచినా,విచారణ జరపకపోగా..అక్రమ పట్టాలను ఆధారంగా చేసుకుని దౌర్జన్యంగా తన ఇంటిని కూల్చివేశారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణహాని ఉందని, న్యాయం చేయాలని కలెక్టర్‌ను, ప్రభుత్వాన్ని వేడుకున్నారు.

## దత్తత పిల్లలకు పుస్తకాలు పంపిణీ

**-హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటి ఆధ్వర్యంలో**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 27 :** ఎల్లారెడ్డిపేట మండలం సింగారం గ్రామం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటి ఆధ్వర్యంలో దత్తత తీసుకున్న పిల్లలకు 5000 ఐదు వేల రూపాయల విలువ గలిగిన బుక్కులు, గైడులు ఇతర సామాగ్రిశనివారం పంపిణీ చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. 1) బండి వర్షిత సన్నాఫ్ స్వామి ఒకటవ తరగతి,2) జైసా సన్నాఫ్ దర్వేష్ రెండవ తరగతి,3) ఆలకుంట శ్రీనీత్విక్ సన్నాఫ్ శ్రీను రెండవ తరగతి,4) బండి సాద్విని తండ్రి స్వామి రెండవ తరగతి,5) ముత్యాల అకిరతేజ్ తండ్రి బాలకృష్ణ రెండవ తరగతి,6) ముత్యాల లాస్య ప్రియ తండ్రి బాలకృష్ణ నాలుగో తరగతి,7) ముత్యాల లోక్య తండ్రి చంద్రం నాలుగో తరగతి,8) సదా తండ్రి ధర్వేష్ 5వ తరగతి,9) ముత్యాల సహరేష తండ్రి బాలకిషన్ ఆరో తరగతి,10) మద్దూరి జెసిక తండ్రి బాబు ఆరవ తరగతి,11) ఆలకుంట శ్రీహర్షిని తండ్రి శ్రీనివాస్ ఆరో తరగతి విద్యార్థులకు 5వేల రూపాయల విలువచేసే బుక్కులు ఇతర సామాగ్రి ని పంపింణి చేశారు.ఇట్టి కార్యక్రమంలో సభ్యులు డాక్టర్ నాగరాజు,దేవరాజ్, దేవయ్య,మహేష్,సురేష్,ప్రధానోపాధ్యాయులు ఎల్లారెడ్డి ఉపాధ్యాయులు నవీన్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ నాయకుడికి పరామర్శ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 27 :** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలానికి కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యులు మల్యాల రాజ్వీర్ ఇటీవల తన వ్యవసాయ పొలం వద్ద విద్యుత్ ప్రమాదానికి గురయ్యారు.హైదరాబాద్ యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతూ డిశ్చార్జ్ అయిన సందర్భంగా అతనిని దళిత సంఘాల ప్రతినిధి మేకల కమలాకర్ తన ఇంటికి వెళ్లి రాజ్వీర్‌ను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.

# తిమ్మాపూర్ సర్కిల్ కార్యాలయంలో వార్షిక తనిఖీలు

**-కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం**



**చురకలు ప్రతినిధి,కరీంనగర్, జూన్ 27 :** పోలీస్ శాఖలో పరిపాలనా దక్షత, పారదర్శకతను పెంపొందించే భాగంలో భాగంగా శనివారంనాడు తిమ్మాపూర్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో వార్షిక తనిఖీలను సీపీ గౌష్ ఆలం నిర్వహించారు. ఈ సమగ్ర సమీక్షలో కార్యాలయ రికార్డుల నిర్వహణ, పెండింగ్ కేసుల పురోగతి, మరియు ప్రజల ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియల సామర్థ్యంపై ప్రత్యేక దృష్టి సారించారు.తనిఖీల్లో భాగంగా కార్యాలయ ప్రాంగణంలోని అంతర్గత, బాహ్య పరిసరాల పరిశుభ్రతను సీపీ నిశితంగా పరిశీలించారు. కార్యాలయ ఆవరణలో మొక్కను నాటారు. తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పరిధి లోని స్టేషన్ రికార్డులు, పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసులు మరియు వాటి దర్యాప్తు పురోగతిని క్షుణ్ణంగా సమీక్షించారు.తిమ్మాపూర్ సర్కిల్ పరిధిలోకి వచ్చే మూడు పోలీస్ స్టేషన్లయిన తిమ్మాపూర్, ఎల్.ఎమ్.డి కాలనీ మరియు చిగురుమామిడిల పనితీరుపై సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించిన సీపీ శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, మరియు స్థానిక సమస్యల పరిష్కారంపై చర్చించారు.ప్రస్తుతం సర్కిల్ పరిధిలోని అన్ని రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉందని, కేసుల దర్యాప్తు పురోగతి సంతృప్తికరంగా ఉందని సీపీ పేర్కొన్నారు.సుమారు నెల రోజుల క్రితమే బాధ్యతలు స్వీకరించిన కొత్త సర్కిల్ ఇన్స్పెక్టర్ బొల్లం రమేష్, అప్పుడే సర్కిల్ పరిధిలోని అన్ని గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుంటుండటాన్ని ఈ సందర్భంగా అభినందించారు. మరింత సమర్థవంతమైన, ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసింగ్ వ్యవస్థను అందించేందుకు డి.జి.పి జారీ చేసిన ఆదేశాలను ఈ తనిఖీల్లో భాగంగా చర్చించామన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తూ, గ్రామాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు సీపీ జారీచేశారు.మొత్తంగా తిమ్మాపూర్ సర్కిల్ కార్యాలయ పనితీరు మరియు సన్నద్ధత ప్రశంసనీయంగా ఉందని సీపీ సంతృప్తి వ్యక్తం చేస్తూ స్థానిక అధికారులు మరియు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ విజయకుమార్, తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బొల్లం రమేష్, ఎస్సైలు అన్వర్, గన్నేరువరం ఎస్సై నరేందర్ రెడ్డి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన సుందిల్ల గ్రామ సర్పంచ్

**-గుండెపోటుకు గురైన వ్యక్తికి సకాలంలో సీపీఆర్**
**-ప్రాణాలు కాపాడిన సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి**
**-మంథని మార్గంలో అప్రమత్తతతో స్పందన**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 27 :** మంథని మార్గంలో ప్రయాణిస్తున్న సమయంలో రోడ్డుపై ఒక్కసారిగా గుండెపోటుకు గురై ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని గమనించిన రామగిరి మండలం సుందిల్ల గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి వెంటనే స్పందించి మానవత్వాన్ని చాటుకున్నారు.పరిస్థితిని అర్థం చేసుకున్న ఆయన, ఆలస్యం చేయకుండా బాధితుడికి అత్యవసర ప్రథమ చికిత్సలో భాగంగా సీపీఆర్, కార్డియో పల్మనరీ రీససిటేషన్ అందించి ప్రాణాలను కాపాడేందుకు విశేష కృషి చేశారు.గుండెపోటుకు గురైన వ్యక్తి బంధువులకు సమాచారం అందించడంతో కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకుని ఆసుపత్రికి తీసుకెళ్లడం జరిగింది.సర్పంచ్ నరేందర్ రెడ్డి చూపిన అప్రమత్తత,ధైర్యం, మానవత్వం కారణంగా బాధితుడికి సకాలంలో సహాయం అందడంతో ప్రాణాపాయం తప్పినట్లు స్థానికులు తెలిపారు. ప్రజాప్రతినిధిగా మాత్రమే కాకుండా, ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచే మానవతావాదిగా ఆయన మరోసారి తన సేవాభావాన్ని నిరూపించుకున్నారు. ఈ ఘటనపై గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు,స్థానికులు సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డిని అభినందిస్తూ,ప్రజాసేవ అంటే ఇదే,ఆపదలో ఆదుకునే నాయకుడే నిజమైన నాయకుడు అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ, అవసరమైన సమయంలో వెంటనే స్పందించే సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి సేవలు సుందిల్ల గ్రామానికి గర్వకారణంగా నిలిచాయి. రామగిరి స్టాలిన్, కుర్రె నరేష్ ఉన్నారు.

## జై భారత్ ఎస్సీ పోరాటవేదిక

# రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బొంకూరి మధు ఎన్నిక



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 27 :** జై భారత్ సామాజిక విప్లవ రణభేరి తెలంగాణ రాష్ట్ర స్థాయి నాయకుల కార్యకర్తల సదస్సు జరిగింది, హైదరాబాద్ ఎల్బీనగర్ లోని ఖదిజ్జాసి ఆశ్రమంలో జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు, కుల నిర్మూలన, సాధికారత సామాజిక న్యాయం కోసం అహర్నిశలు సంస్థ పనిచేస్తుంది, జై భారత్ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయ విహారం రమణ మూర్తి, జై భారత్ సామాజిక విప్లవ రణభేరి రాష్ట్ర అధ్యక్షులు జీవన్ జోయల్, నాయకులకు కార్యకర్తలకు కార్యక్రమాల నిర్వహణ విషయంలో దిశ నిర్దేశం చేశారు అనంతరం,జై భారత్ సంస్థ ఆధ్వర్యంలో జై భారత్ ఎస్సి పోరాట వేదిక తెలంగాణ రాష్ట్ర నూతన నాయకత్వాన్ని ఎన్నుకున్నారు, జై భారత్ ఎస్సీ పోరాట వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బొంకూరి మధు తో పాటు రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, తన ఎన్నికకు కృషిచేసిన సామాజిక విప్లవ రణభేరి రాష్ట్ర అధ్యక్షులు జీవన్ జోయల్‌కు,బొంకూరి మధు కృతజ్ఞతలు తెలిపారు,అధ్యక్షులుగా వల్లూరిమధు, ప్రధాన కార్యదర్శిగా గణేష్ గళ్ళ ఉపాధ్యక్షులుగా బొంకూరి,మధు నోసిన కోటయ్య, రాజు, కార్యదర్శులుగా లక్ష్మేశ్వర్ దున్న, శ్రీకాంత్, కమిటీ సభ్యులుగా గాలి కోటి సురేష్ తగరం,మోహన్, నందిని లక్ష్మీ శ్రీ నేతాజీ సునర్కర్, మార్గ నిర్దేశక సలహా మండలి ఖదిజ్జాసి యోధ విజయ విహారం రమణమూర్తి, ఖ.దిజ్జాసి యోధ రజిని, ఖదిజ్జాసి యోధ లోకనాథ్ వ్యవహరిస్తారని ఖదిజ్జాసి యోధ విజయ విహారం రమణమూర్తి ప్రకటించారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన రాచర్ల గొల్లపల్లి గ్రామ సర్పంచ్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 27 :** హైదరాబాదులోని మినిస్టర్ క్వాటర్స్‌లలో తెలంగాణ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను రాచర్ల గొల్లపల్లి గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ శనివారం కలిశారు.ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామంలో ఈజీఎస్ ద్వారా 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం నిర్మాణానికి రూ.30,00,000/- మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేశారు.రాచర్ల గొల్లపల్లి గ్రామంలో సుమారు 75శాతం మంది ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని,గ్రామంలో ధాన్యం నిల్వ చేసుకునేందుకు సరైన గోదాం సౌకర్యం లేక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీంతో పంటను తక్కువ ధరకు విక్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని మంత్రి గారికి వివరించారు. వినతిపత్రంపై వెంటనే స్పందించిన గౌరవ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్,సంబంధిత అధికారులకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.సర్పంచ్ వెంట బొప్పాపూర్ ఉపసర్పంచ్ కొండాపురం వెంకట్ రెడ్డి, యువకులు పొన్నాల వెంకటేష్ రెడ్డి ప్రశాంత్ రెడ్డి తదితరులు వున్నారు.

# టిఆర్ఎస్‌లో భారీగా చేరికలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 27 :** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ,ఎల్లారెడ్డిపేట,వీర్నపల్లి మండలాల నుండి శనివారం హైదరాబాదులోని టిఆర్ఎస్ భవన్‌లో టిఆర్ఎస్ అధినేత కవితక్క చేతుల మీదుగా కండువాలు కప్పుకొని వందమంది టిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు టిఆర్ఎస్ జిల్లా ఇంచార్జ్ మజీద్ తెలిపారు.మండల నాయకులు కదిరే భాస్కర్,జావీద్,దేవరాజు, కనకయ్య,రాజేష్, రేణుక, అశోక్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో చేర్పడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జ్ మజీద్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పలు గ్రామాల ప్రజలు టిఆర్ఎస్ పార్టీ అధినేత కవితక్క ప్రవేశపెడుతున్న పాంచ జన్యం ఉచిత విద్య,వైద్యం,ఉపాధి ఉద్యోగాలు, రైతే రాజు, సామాజిక న్యాయం ఎంతో బాగున్నాయని వాటిని అమలు చేస్తే రాష్ట్రంలోని అన్ని పేద,మధ్యతరగతి వర్గాలు ఆర్థిక సమస్యలు లేకుండా బ్రతకవచ్చని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టిఆర్ఎస్ అధినేత కవితక్క ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర ప్రజలు కోరుకోవడం జరుగుతుందన్నారు.కవితక్క తెలంగాణ రాష్ట్రానికి తొలి మహిళా ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు.టిఆర్ఎస్ పార్టీలో చేరడానికి స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు రావడం సంతోషకరమన్నారు. టిఆర్ఎస్ పార్టీలో చేరేవారు నేరుగా 9441377068 కు సంప్రదించాలని జిల్లా ఇన్చార్జ్ మజీద్ కోరారు.

# నేడే పల్స్ పోలియో కార్యక్రమం

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 27 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్, ఎండపల్లి మండలాల్లో ఆది వారం పల్స్ పోలియో కార్యక్ర మం నిర్వహిస్తున్నట్లు మండల వైద్యాధికారి లవకుమార్ తెలిపారు. తల్లి దండ్రులు 0-5 సం,ల పిల్లలకు తప్పనిసరి పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు.గ్రామ పంచాయతీ, అంగన్వాడి సెంటర్లు, ప్రభుత్వ పాఠశాలల్లో పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, పిల్లలను పోలియో కేంద్రాల వద్దకు తీసుకెళ్లి పోలియో చుక్కలు వేయించాలన్నారు. మండల స్థాయి,గ్రామస్థాయి అధికారులు, ప్రజలు పాల్గొని పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# నా అవసరం కోసమే భూమి విక్రయిస్తున్నా..

**-కావాలనే అధికారులను బదనాం చేస్తున్నారు**
**-భూ విక్రయధారుడు అంబాజీ, కొనుగోలుదారుడు నానాజీ**




**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూన్ 27 :** ఇటీవలే భూమి విక్రయం విషయంలో హుజురాబాద్ తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన మహిళ ఆత్మహత్యాయత్నం కావాలని చేశారని భూ విక్రయ దారుడు అంబాజీ ఆరోపించారు. శనివారం హుజురాబాద్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మా పూర్వీకులు తల్లిదండ్రుల నుంచి వారసత్వంగా వచ్చిన ఆస్తిని అప్పులు చెల్లించుకునేందుకు అమ్ముకుంటున్నారని అన్నారు. తన భూమిని కాజేసేందుకే రాజ్‌కమల్ ఆయన తల్లిపద్మ తహసిల్దార్ కార్యాలయంలో ఆత్మహత్యాయత్నం డ్రామాలు ఆడారని అన్నారు. తన భూమిని అమ్ముకునేందుకు తనకు మాత్రమే హక్కు ఉంటుందని అన్నారు. తనకు తోడబుట్టిన వారు ఎవరూ లేరని, గతంలో రాజ్ కమల్ మూడు గుంటలు కొంటానని చెప్పి పాస్‌పుస్తకం తీసుకు వెళ్లి ఇవ్వడంలేదని ఆరోపించారు. ఇప్పటికే సిపి కార్యాలయంలో ఈ విషయంపై ఫిర్యాదు చేశామన్నారు. కొనుగోలు దారుడు నానాజీ మాట్లాడుతూ అంబాజీ వద్ద నుంచి ఎకరం కొనుగోలుకై ఇప్పటికే రూ.50 లక్షలు చెల్లించామని, తమకు రిజిస్ట్రేషన్ చేయాల్సిందిగా అంబాజిని కోరగా ఆయన అంగీకరించడంతో తహసిల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ కోసం చలానా కట్టామని తెలిపారు. ఇంతలో రాజ్ కుమార్ ఆయన తల్లిని వెంటబెట్టుకొని వచ్చి కావాలనే రాద్ధాంతం చేశారని అన్నారు. తహసిల్దార్,ఆర్డీవోలకు సంబంధం లేని విషయాన్ని డబ్బులు తీసుకున్నారని ఆరోపణలు చేశారని అన్నారు.అసలు అధికారులకు లంచం ఇవ్వాల్సిన అవసరం మాకు ఏంటని ఆయన ప్రశ్నించారు.అధికారులను ఇబ్బంది పెట్టేందుకే కావాలని రాజ్ కమల్ ఇలా చేశారని అన్నారు.అసలు భూమి కొనుగోలుకు రాజ్‌కమల్‌కు సంబంధమే లేదని అన్నారు.భూమి కొనుగోలు విషయంలో అధికారులు పూర్తి వివరాలు సేకరించి మాకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా పోచమ్మ తల్లి, రేణుక ఎల్లమ్మ తల్లి బోనాలు

**-మొక్కులు చెల్లించుకున్న కేకే ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు**
**-ప్రజలు పాడిపంటలతో సుఖసంతోషంగా ఉండాలని మొక్కులు**









**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 27 :** ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్ పూర్ గ్రామంలో రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పోచమ్మ బోనాల మహోత్సవ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అమ్మవారిని దర్శించుకుని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుకుంటూ మొక్కులు చెల్లించుకున్నారు. రెడ్డి సంక్షేమ సంఘం ఇంటికో బోనం ఎత్తారు, గ్రామంలో ప్రధాన వీధుల గుండా పోచమ్మ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం వరకు గ్రామ ప్రధాన వీధుల గుండా పోతరాజుల విన్యాసాలు పూనకాలతో డప్పు చప్పులతో భారీగా జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగేల్లి వెంకటరెడ్డి, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య,మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి బాల్ రెడ్డి,రొద్ద రామచంద్రం,గౌస్,నంది కిషన్,గుర్రాల రాజిరెడ్డి,మెండే శ్రీనివాస్,బాలయ్య,ప్రవీణ్, సంతోష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గృహప్రవేశంలో పాల్గొన్న మాజీ జడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 27 :** రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో పులి లక్ష్మి,తిరుపతి, వీరవేని మౌనిక,రమేష్ గౌడ్ దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి పాల్గొని గృహ యజమానులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేస్తూ ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు.మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు మంజూరవడం హర్షణీయమని పేర్కొన్నారు.ఇల్లు ప్రతి కుటుంబానికి భద్రతతో పాటు ఆత్మ విశ్వాసాన్ని అందించే ఆస్తి అని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గృహప్రవేశం చేసిన కుటుంబాలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి కుటుంబాలు సుఖ సంతోషాలు,ఆయురారోగ్యాలు,ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

## పలు అభివృద్ధి పనులకు భూమిపూజ




**చురకలు విలేకరి,మల్లాపూర్, జూన్ 27 :** మండలంలోని పలు అభివృద్ధి పనులకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్,వెల్మ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు శనివారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలోని గొర్రెపల్లి గ్రామంలో రూ. 21,20,000లక్షలతో అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. అలాగే మల్లాపూర్ మండల కేంద్రంలో ఎన్ఆర్ జిఎస్ ద్వారా మంజూరైన రూ. 30లక్షల సీసీరోడ్ల పనులను ప్రారంభించారు. అనంతరం సిరిపూర్ గ్రామంలో 15 లక్షల సిసి రోడ్డు పనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ఎలల జలపతి రెడ్డి,మండల అధ్యక్షుడు మాట్లా సోమయ్య, సర్పంచులు ఏనుగు వెంకట్ రెడ్డి, చిట్యాల లక్ష్మణ్,పెంట సౌజన్య, శ్రీనివాస్, ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గడ్డం సోమా రెడ్డి,మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి,ఎం సి డైరెక్టర్ నల్ల శ్రీనివాస్, ఉప సర్పంచ్ సోమా నాగార్జున రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టామ్‌కామ్ ఎన్రోల్మెంట్‌కు విశేష స్పందన




**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 27 :** జగిత్యాల జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో శనివారం టామ్‌కామ్ ఆధ్వర్యంలో విదేశీ ఉద్యోగ అవకాశాల కోసం నిర్వహించిన ప్రత్యేక ఎన్రోల్మెంట్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి టామ్‌కామ్ జనరల్ మేనేజర్ కె. నాగభారతి, జిల్లా ఉపాధి కల్పన అధికారి బి. సత్యమ్మ లు హాజరయ్యారు. ఈ సదస్సుకు 116 మంది నిరుద్యోగ యువత తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ కె. నాగభారతి వివిధ దేశాల్లో ఉన్న ఉద్యోగ అవకాశాలు, అర్హతలు, ఎంపిక ప్రక్రియ, ఇంటర్వ్యూ విధానాలపై అభ్యర్థులకు అవగాహన కల్పించారు. అలాగే విదేశీ సంస్థలు అభ్యర్థులను ఎంపిక చేసే విధానం, ఉద్యోగులకు అందించే వేతనాలు, వసతి, ఇతర సౌకర్యాల గురించి వివరించారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని యువత భవిష్యత్తును మెరుగుపరుచుకోవాలన్నారు.

## నేడు అంబుజా గ్యాస్ ఏజన్సీలో ఈకేవైసి మేళా



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూన్ 27 :** వంటగ్యాస్ వినియోగదారులు జూన్ 30లోగా ఈకేవైసి చేసుకోవాలని ప్రభుత్వ రంగ ఆయిల్ కంపెనీలు ఆదేశించిన నేపథ్యంలో హుజురాబాద్ అంబుజా గ్యాస్ ఏజన్సీలో ప్రత్యేక ఈకేవైసి మేళ కార్యక్రమాన్ని తమ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఏజెన్సీ మేనేజింగ్ డైరెక్టర్, ఎల్పిజి గ్యాస్ డీలర్ల సంఘం ప్రతినిధి పి.వి.మదన్ మోహన్ తెలిపారు.శనివారం విలేకరులతో మాట్లాడుతూ..నేడు అనగా 28వ తేదీ ఆదివారం ఉదయం తొమ్మిది నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఈ కేవైసీ కార్యక్రమం కొనసాగుతుందని వివరించారు. ప్రధానమంత్రి ఉజ్వల లబ్ధిదారులు ప్రతి సంవత్సరం ఈకేవైసి చేసుకోవాలని మదన్ మోహన్ సూచించారు. హుజురాబాద్, జమ్మికుంట పట్టణ ప్రాంతాలలోని గ్యాస్ కస్టమర్లు ఈకేవైసి పూర్తిస్థాయిలో చేసుకోలేదని, గ్యాస్ రాయితీ అర్హత కొరకు ఈ కేవైసి తప్పనిసరిగా వుండాలని కోరారు. వినియోగదారులు స్వయంగా ఈ కేవైసి చేసుకునే అవకాశం ఉందన్నారు.

# నేడే పల్స్ పోలియో



**- నిండు జీవితానికి రెండు చుక్కలు**
**- అన్ని ఏర్పాట్లు చేసిన వైద్య ఆరోగ్యశాఖ**

**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జున్ (27) :** పల్స్ పోలియోకు సర్వం సిద్ధం చేసినట్లు జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి వనజ శనివారం తెలిపారు. ఈనెల 28న ఆదివారం పల్స్ పోలియో నిర్వహించనున్న నేపథ్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వాయిల్స్,జాగ్రత్తగ భద్రపరిచినట్లు పేర్కొన్నారు.మండలం లోని గోదుర్ , తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండా,ఫకిర్ కోండాపుర్, యామపుర్, వేములకుర్తి, బర్దిపుర్, ములరాంపుర్,ఎర్దండి, కోమటికోండాపుర్, వర్షకోండ,డబ్బ,ఎర్రాపుర్,ఇబ్రహింపట్నం, అమ్మకపెట్,కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలో మండలం లో 0-5 ఏళ్ల లోపు 3360 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తారని. ఇందుకోసం 28 పోలియో బూత్‌లు ఏర్పాటు చేశామన్నారు.ముఖ్యంగా ఇందులో 48 హై రిస్క్ ప్రాంతాలు ఉండగా. ఇందులో పౌల్ట్రీ ఫారాలు, ఇటుక బట్టీలు ఉన్నట్టు తెలిపారు. మొదటిరోజు టీకాలు వేయించుకొని పిల్లలకు తదుపరి రెండు రోజులు 29 మరియు 30 రోజుల్లో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి నేరుగా పోలియో చుక్కలు వేస్తారన్నారు. పోలియో చుక్కలు వేసేందుకు స్థానిక ప్రజలు సిబ్బందికి సహకరించాలని డాక్టర్ పేర్కొన్నారు.

**పోలియో వ్యాక్సిన్ ప్రాముఖ్యత...**

పోలియో...అత్యంత అంటువ్యాధి వైరల్ వ్యాధి, పక్షవాతం మరియు మరణానికి కూడా కారణమవుతుంది. కృతజ్ఞతగా, పోలియో వ్యాక్సిన్ అభివృద్ధితో, ఈ వ్యాధి వ్యాప్తి గణనీయంగా తగ్గింది. పిల్లలను రక్షించడానికి మరియు పోలియో రహిత భవిష్యత్తును నిర్ధారించడానికి పోలియో చుక్కలు వేయడం యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం.

**పోలియో చుక్కలు అంటే ఏమిటి...**

ఓరల్ పోలియో వ్యాక్సిన్ (ఓపివి) అని కూడా పిలువబడే పోలియో చుక్కలు పోలియో నుండి రక్షించడానికి ఇవ్వబడిన ఒక రకమైన టీకా. చుక్కలు వైరస్ యొక్క బలహీనమైన రూపాన్ని కలిగి ఉంటాయి, ఇది వ్యాధిని కలిగించకుండా శరీరం రోగనిరోధక శక్తిని నిర్మించడంలో సహాయపడుతుంది. అనేక దేశాలలో సాధారణంగా ఉపయోగించే పోలియో వ్యాక్సిన్ పేరు సబిన్ వ్యాక్సిన్

**పోలియో చుక్కల ప్రయోజనాలు...**

**పోలియో వ్యతిరేకంగా రోగనిరోధక శక్తి...**

పోలియో చుక్కల యొక్క ప్రాథమిక ప్రయోజనం ఏమిటంటే అవి పోలియో వైరస్‌కు వ్యతిరేకంగా రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో సహాయపడతాయి. ఈ చుక్కలను వేయడం ద్వారా వ్యాధిని నివారించవచ్చు, ఇది ఇప్పటికీ పోలియో ప్రబలంగా ఉన్న ప్రాంతాల్లో చాలా ముఖ్యమైనది.

**నిర్వహించబడడం సులభం...**

పోలియో చుక్కలు వేయడం సులభం, మారుమూల ప్రాంతాల్లో కూడా వాటిని అందుబాటులో ఉంచుతుంది. ఆరోగ్య కార్యకర్తలు సూదులు అవసరం లేకుండా మౌఖికంగా చుక్కలను ఇవ్వవచ్చు, ఇది పిల్లలకు మరియు తల్లిదండ్రులకు మరింత ఆకర్షణీయంగా ఉంటుంది.

**కమ్యూనిటీ రక్షణ...**

జనాభాలో గణనీయమైన భాగం రోగనిరోధక శక్తిని పొందినప్పుడు, అది మంద రోగనిరోధక శక్తిని సృష్టిస్తుంది. వైరస్ వ్యాప్తిని కలిగి ఉన్నందున శిశువులు లేదా నిర్దిష్ట వైద్య పరిస్థితులు ఉన్న వ్యక్తులు వంటి టీకాలు వేయలేని వారు కూడా రక్షించబడతారని దీని అర్థం.

**పోలియో చుక్కల వయసు పరిమితి...**

సాధారణంగా ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేస్తారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబల్ హెచ్ ఓ) పూర్తి రోగనిరోధక శక్తిని నిర్ధారించడానికి బహుళ మోతాదులను సిఫార్సు చేస్తుంది. దేశం మరియు స్థానిక ఆరోగ్య మార్గదర్శకాలను బట్టి నిర్దిష్ట వయస్సు మరియు షెడ్యూల్ మారవచ్చు. ఉదాహరణకు, భారతదేశంలో, పుట్టినప్పుడు పోలియో చుక్కలు వేయబడతాయి, తర్వాత 6, 10 మరియు 14 వారాల వయస్సులో అదనపు మోతాదులు మరియు జాతీయ రోగనిరోధకత రోజులలో బూస్టర్ మోతాదులు ఇవ్వబడతాయి.

**పోలియో చుక్కల సైడ్ ఎఫెక్ట్స్....**

పోలియో చుక్కలు సాధారణంగా సురక్షితంగా ఉన్నప్పటికీ, కొంతమంది పిల్లలు తేలికపాటి దుష్ప్రభావాలను అనుభవించవచ్చు. వీటిలో ఇవి ఉండవచ్చు:తెలికపాటీ జ్వరం ..కొంతమంది పిల్లలు తేలికపాటి అభివృద్ధి చెందవచ్చు జ్వరం టీకా తీసుకున్న తర్వాత.రావచ్చు పుండ్లు పడటం .. చుక్కలు వేసిన నోటిలో కొంచెం నొప్పి ఉండవచ్చు. అతిసారం.. కొంతమంది పిల్లలు తేలికపాటి అనుభూతి చెందుతారు .ఈ దుష్ప్రభావాలు సాధారణంగా తాత్కాలికమైనవి మరియు పోలియో సంక్రమించే సమస్యల కంటే చాలా తక్కువ తీవ్రంగా ఉంటాయని గమనించడం ముఖ్యం.

**పోలియో నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలి...**

**వనజ - ఆరోగ్య కేంద్ర వైద్యురాలు ఇబ్రహింపట్నం**

వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు ఆదివారం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమానికి ప్రతి ఒక్కరు సహకరించాలి.అప్పుడే పుట్టిన బిడ్డనుండి ఐదు సంవత్సరాల పిల్లలకు టీకా తప్పనిసరి వేయించాలి. పోలియో నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి గ్రామాల్లో పోలియో కేంద్రం వద్ద తమ పిల్లలకు టీకాలు వేయించాలి. పౌల్ట్రీ ఫామ్ ,ఇటుక బటీలలో లో పనిచేసె వారి పిల్లకు టీకాలు వేయించేలా చూడాలి.





## పోలియో కార్యక్రమన్ని విజయవంతం చేయండి

**-మండల వైద్యాధికారి డా.ఎల్లాల అంజిత్ రెడ్డి**




**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, జూన్ 27 :** ప్రతి చిన్నారి ఆరోగ్యావంతమైన జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించాలని నేడు జరుగబోయే పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతిఒక్కరు కృషి చేయాలనీ మండల వైద్యాధికారి డా.ఎల్లాల అంజిత్ రెడ్డి అన్నారు.ఈ మేరకు డా. అంజిత్ రెడ్డి మాట్లాడుతూ పోలియో వ్యాధి నిర్ములనకై ప్రతి ఒక కుటుంబం భాగ్యస్వామ్యం కావాలని అప్పుడే పుట్టిన శిశువు నుంచి 5సంవత్సరాల లోపు ఉన్న ప్రతి ఒక్క చిన్నారులకు పోలియో చుక్కలను తప్పనిసరిగా వేయించాలని తెలిపారు.పోలియో వ్యాధికి శ్వాశత చికిత్స లేదని పోలియో చుక్కలే పోలియో వ్యాధి రక్షణకు ఉత్తమ మార్గమాన్ని ఆరోగ్యంగా ఉన్న పిల్లలతో పాటు స్వల్ప జ్వరం లేదా జలుబు ఉన్న పిల్లలకు కూడా పోలియో చుక్కలు వేయించచాన్ని తెలియజేశారు. దీనికి గ్రామాల్లో ఉన్న ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు మరియు అంగన్వాడీ కార్యకర్తలు సహకరించాలని సూచించారు.

## అసద్ కుటుంబాన్ని పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు



**చురకలు విలేకరి, కోరుట్ల,జూన్ 27 :** కోరుట్ల మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అసద్ మృతి పార్టీకి అలాగే కోరుట్ల పట్టణ ప్రజలకు తీరని లోటని రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు.శనివారం అసద్ నివాసానికి వెళ్లిన జువ్వాడి కృష్ణారావు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అసద్ పార్టీ అభివృద్ధికి ప్రజా సేవకు చేసిన కృషిని గుర్తు చేసుకుంటూ ఆయనలేని లోటు ఎప్పటికీ భర్తీకాదని పేర్కొన్నారు. అసద్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీతో పాటు జువ్వాడి కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మైనార్టీ అధ్యక్షుడు నయీం, మాజీ మండల అధ్యక్షుడు కొంతం రాజం, వార్డు కౌన్సిలర్ రహీమ్, అసద్ కుమారుడు సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పరామర్శ



**చురకలు విలేకరి, గొల్లపల్లి, జూన్ 27 :** గొల్లపల్లి మండలం భీంరాజుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి గుర్రం భూమయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉండి ఇటీవలే మృతి చెందారు. అలాగే దట్నూర్ గ్రామానికి చెందిన హనుమాన్లు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శనివారం బాధిత కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ మంత్రి వెంట స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 27 :** నూతన రైతులు రైతు భరోసా కొరకు దరఖాస్తు చేసుకోవాలి అని కమాన్ పూర్ మండల వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణ రైతులను కోరారు. ఈ యొక్క వర్షాకాలం సీజన్ గాను రైతు భరోసా నమోదు కొరకు అవకాశం కలదు. కావున కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు అదేవిధంగా బ్యాంక్ అకౌంట్ మార్పు చేయదలచుకున్న రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని సూచించారు.కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకములు/ధరణి/భూభారతి లో తేదీ 15.06.2026 వరకు నమోదు అయినటువంటి రైతు సోదరులు దరఖాస్తు చేసుకోవాలి అని కోరారు.అదేవిధంగా బ్యాంకు నెంబరు మార్పు చేదల్చుకున్న రైతులు సంబంధిత విస్తరణ అధికారి వద్ద దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.రైతు భరోసా కొరకు సమర్పించవలసిన పత్రాలు ,దరఖాస్తు ఫారం, బ్యాంకు పుస్తకము జిరాక్స్,పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్, గతంలో రైతు భరోసా పొందుతున్న రైతులు మరల దరఖాస్తు చేసుకోవలసిన అవసరం లేదని దీన్ని గత రైతులు గుర్తించాలని పేర్కొన్నారు.